సచిత్ర - సాహిత్య ('e') పత్రిక

గౌరవ సలహాదారులు :
ఎస్. వీరయ్య
డా|| నలిమెల భాస్కర్
డా|| యాకూబ్
డా|| రఘు
కె. ఆనందాచారి

# కిటికి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
www.navatelanganabooks.com
Available @ amazon & Flipkart

సంపాదక వర్గం :
జి. విజయరావు (ప్రధాన సంపాదకులు, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్)
కె. చంద్రమోహన్ (ఎడిటర్, కిటికి)
తంగిరాల చక్రవర్తి (వర్కింగ్ ఎడిటర్, కిటికి)
కె. సంగీత (వెబ్ ఎడిషన్ ఇన్‌ఛార్జి, కిటికి)

మే - జూన్ 2021 బులిటెన్-నెం. 5

సంపాదకీయం

## కన్నీళ్ళు మిగిల్చిన కరోనా !

ఈ రోజు ప్రపంచ జనాభా 787 కోట్లు దాటింది. ఐరోపా - సభ్య దేశాలు 195 I.N.O కోడ్‌ల ప్రకారం ప్రపంచ లెక్కల్లోకి వచ్చే దేశాలు 243. కరోనా లెక్కల్లో వచ్చే దేశాలు 243. పెట్టుబడిదారీ దేశాలు జి.7-ఒక వైపు, సోషలిస్ట్ దేశాలు మరో వైపుగా ఉన్న 2021 నాటి (కరోనా రెండవవేవ్) పరిస్థితులు ఒకసారి అవలోకిద్దాం.

31 మే 2021 నాటికి జి-7 దేశాల్లో కరోనా కేసులు 5,41,86,341 జి-7 దేశాల జానాభా 77 కోట్లు- సంభవించిన మరణాలు (మే 2021) 10,99,861... పెట్టుబడిదారీ దేశాలకు లాభార్జనే ధ్యేయం. సోషలిస్ట్ దేశాలకు ప్రజల ప్రాణాలు, భద్రత, ఆరోగ్యం, ఆహారం ముఖ్యం. ఇది అద్దంలా అందరికీ తెలిసింది. సోషలిస్ట్ దేశాల్లో మొత్తం జనాభా 158 కోట్లు (చైనా, వియత్నాం, క్యూబా, ఉ.కొరియా, లావోస్) ఈ 5 దేశాల్లో మొత్తం కేసులు 2,39,975, మరణాలు 5,629.

139 కోట్ల మనభారత్‌లో మొత్తం కేసులు 2,78,94,800, మరణాలు: 3,25,998. పెట్టుబడిదారి దేశాల్లో ఎక్కువగా ప్రజలు ఎందుకు చనిపోయారు. సోషలిస్ట్ దేశాల్లో ఎందుకు తక్కువగా చనిపోయారు? అందాకా ఎందుకు మన దేశంలో కేరళ ప్రభుత్వం కరోనాను ఎలా ఎదుర్కొందో చూడాలి. చైనా వైరస్‌ను గురించి, డబ్ల్యూహెచ్‌ఓ, యు.ఎస్.ఎకు చెప్పింది. 170 దేశాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ వైద్యానుభవాలు, విధానాలు చెప్పింది చైనా. చిన్న దేశం క్యూబా 60 దేశాలకు వైద్య బృందాలు పంపింది. ఒక్క కేసు కూడా నమోదు కాని దేశంఅది. ఉత్తర కొరియా, లావోస్‌ల్లో రెండే రెండు మరణాలు. క్యూబాలో ప్రతి 1000 మందికి 8 మంది డాక్టర్లు ఉన్నారు. అమెరికాలో మరణాలు ఎక్కువ వైద్య ఖర్చులు ఎక్కువే. హాస్పటల్ ఎడ్మిట్‌కు 16,23,096 రూ. కావాలి. భారత్‌లో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ కున్న అతి తక్కువ వనరులు, ఆర్థిక స్థితిలో సైతం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఐసోలేషన్ కేంద్రం ఏర్పాటు చేసి కరోనా బాధితులకు సహాయ కేంద్రాలు, భోజనాలతో సహాయం అందించి ఆదుకొంటున్నారు. అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి హైదరాబాద్ మహానగరంలో వందలాది మంది కరోనా రోగులకు సేవలందిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో వామపక్ష ప్రజాసంఘాలు కరోనా రోగులను ఆదుకోవటంతో ఎంతో కృషి చేస్తున్నాయి.

ఇక ఆయుర్వేదాలు, ఆనందయ్య మందులు. ఆరోగ్య కార్యకర్తలున్నా వేలమంది మృత్యువాత పడ్డారు. ప్రజలకు ధైర్యం చెప్పడం, పౌష్టికాహారం అందించడం, స్వీయనియంత్రణ, హోం ఐసోలేషన్ ఏర్పాట్లు, వ్యాధితీవ్రత తగ్గించే మందులు.. మాస్క్‌లు, శానిటైజేషన్, లాంటి పద్ధతులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం, ప్రజా సమూహాలు లేకుండా కట్టడి చేయడం మన సర్కార్లు చేయాలి. ఆ పని చేయకుండా ఎన్నికలు, సభలు పుణ్యక్షేత్రాల్లో ఉత్సవాలు, కుంభమేళాలు, విదేశీ విమానాలకు అనుమతి, మద్యం అమ్మకాలు, నిత్యం శ్రమించే పేదల్ని గాలికి వదలి వేయడం లాంటి చర్యలే మన ప్రజలకు శాపాలైనాయి. 3 1/2 లక్షల మరణాలు భారత్‌లో నమోదు అయ్యాయి. ప్రజలు ప్రపంచ, దేశ, రాష్ట్ర పరిస్థితులపై అవగాహన, పెట్టుబడిదారీ, సోషలిస్ట్ దేశాల్లోని వైరుధ్యం నిరంతరం అధ్యయనం ద్వారా అవగాహన చేసుకోవాలి. అందుకు పుస్తక పఠనం - సమాజగమనం తెల్సుకోవడం మిక్కిలి అవసరం, తగు జాగ్రత్తలతో థర్డ్ వేవ్‌ను మనమంతా సమైక్యంగా కట్టడి చేయాలి.

## గెరిల్లా విప్లవ వీరుడు "చేగువేరా"



1928 జూన్ 1 జన్మించి 1967 అక్టోబర్ 9న అమరుడైన ప్రపంచ విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమవీరుడు చేగువేరా. "నేను విప్లవకారుణ్ని అన్ని దేశాలు నావే" అన్న విశ్వపౌరుడు 'చే' 1964 డిసెంబర్ 11యుఎన్‌ఓ సమావేశంలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిలదీసిన ఉద్యమ కెరటం చేగువేరా. 'క్యూబా' విముక్తి ప్రదాత. లాటిన్ అమెరికా దేశాల్లో సోషలిస్ట్ ప్రభుత్వాల నిర్మాణం కోసం గెరిల్లా యుద్ధతంత్రం సాగించిన వీరుడు. యువతరం ఐకాన్ 'చే'గువేరాకు జోహార్లు.

## మరణించని కిరణం శ్రీశ్రీ



15.6.2021 నాటికి శ్రీశ్రీ మన నుండి దూరమై 38 సం|| అయింది. మరో ప్రపంచం పిలిచింది, అంటూ కలంతో కాలంపై క్రాంతిరేఖ విసిరిన విప్లవకవి. మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, మరోప్రస్థానం లాంటి కావ్యాలు నిత్యపఠనీయాలు. తెలుగు సినిమా పాటకు జాతీయ అవార్డు తెచ్చిన ఘనుడు.

## మనకాలం మహా మనీషి 'మోటూరు"

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్ పార్టీ తొలి కార్యదర్శిగా ఎం.ఎల్.ఎ గా, ఎంఎల్‌సిగా, ఎం.పిగా పార్లమెంటరీ రంగంలోనూ, జమీందారీ వ్యతిరేక రైతు ఉద్యమాల్లోను, అరెస్ట్‌లు, అజ్ఞాతవాసాల్లో అలుపెరగని పోరాట యోధుడు.



తొలితరం కమ్యూనిస్ట్. ప్రజాశక్తి సంపాదకులు కా|| మోటూరు హన్మంతరావుగారి 20వ వర్ధంతి నివాళి. విశాలాంధ్ర, జనత, జనశక్తి, ప్రజాశక్తి పత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. వారు అందించిన పుస్తకాలు సైద్ధాంతిక రంగంలో దారి దీపాలు. వారికి 'కిటికి నివాళి అర్పిస్తోంది.

కిటికి నివాళి

# కరోనా కబళించిన కలం యోధులు



**సాహిత్య చరిత్రకారుడు కె.కె.ఆర్:** మార్క్సిస్ట్ సాహిత్య విమర్శకులు – కందాళై రంగనాథాచార్యులు(80) మే 15, 2021న కన్నుమూసారు. 1941 జూన్ 14వ తేదిన తూ.గో.జిల్లా రావుల పాలెంలో పుట్టారు. BOL కోర్సు, ప్రాశ్చ కళాశాల ప్రధానాచార్యులుగా కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖా విభాగాధిపతిగా డీన్‌గా పనిచేశారు. పలు సాహిత్య గ్రంథాలను రచించారు. కొన్ని పాఠ్యగ్రంథాలకు సంపాదకులుగా ఉన్నారు.



**విప్లవకవి అదృష్ట దీపక్:** అభ్యుదయ సినీ, గేయకర్త వామపక్ష అభిమాని, అదృష్ట దీపక్ 15-3-2021న కన్నుమూసారు. 1950 జనవరి18న గోదావరి జిల్లా రావులపాలెంలో పుట్టారు. ద్రాక్షారామం పి.వి.ఆర్ జూ॥ కాలేజిలో చరిత్ర అధ్యాపకునిగా పనిచేశారు.



**తిరునగరి :** 1945 సెప్టెంబర్ 24న రామానుజయ్య జన్మించారు. శృంగార నాయికలు, కొవ్వొత్తి, వసంతం కోసం, అక్షరధార, తిరునగరీయం, మాపల్లె పద్య సంపుటి, నీరాజనం, వాహిని, యాత్ర, లోకాలోకనం కావ్యాలు రాసారు. తెలుగు యూనివర్సిటి ప్రతిభా పురస్కారం, తేజా పురస్కారం, భాషానిలయం దాశరథి పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ భాషా పురస్కారం, తెలంగాణ ప్రభుత్వ దాశరథి పురస్కారం, భారత్ భాషా భూషణ్ (భోపాల్) పురస్కారాలు పొందారు.



**చిత్రకళలో చరితార్థుడు చంద్ర:** ఆర్టిస్ట్ చంద్రగా సుపరిచితుడైన ఎం. చంద్రశేఖర్ 28-4-2021 మృతి చెందారు. ఫైన్ ఆర్ట్స్‌లో డిప్లమో చేసిన ఆయన "నా సూటూకేసు" అనే తొలి కథ రాసారు. యువ, జ్యోత్స్న, రచన పత్రికల్లో పనిచేశారు. ఓపెన్ యూనివర్సిటీలో ఆర్టిస్ట్ కం డిజైనర్‌గా పని చేశారు. పాఠ్య పుస్తకాల అట్ట మీద బొమ్మలు వేసారు.




**కారామాస్టారు :** యజ్ఞం కథకులు, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత. కాళీపట్నం రామారావు. కథానిలయం స్థాపించారు. 10-5-2021 మృతి చెందారు.

శివ్వాం ప్రభాకర్, కె.రె.జగదీశ్, కె.బి. కృష్ణ, ఎఱ్ఱా శాస్త్రి, హిప్నో కమలాకర్, యలవర్తి రాజేంద్రప్రసాద్(అరుణోదయ వ్యవస్థాపకుల్లో ఒకరు), సి.హెచ్.మధు, డా.కాకర్ల సుబ్బారావు, వై.కె. నాగేశ్వరరావు జి.ఆనంద్(గాయకుడు) తదితరులు మృతిచెందారు. అందరికి కిటికి నివాళులు తెల్పుతోంది.

పుస్తక సమీక్ష

# కరోనా టూరిస్ట్ కాదు




కరోనా ప్రపంచ మానవాళిలో మానసిక అస్థిరతను నెలకొల్పింది. లాక్ డౌన్ సమయాన్ని భయాందోళనలో గడపడం కన్నా కరోనా గురించి మన భావాలు, భయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు, సందేశాలతో కవిత్వం రాయాలనిపించింది. రోజుకొక కవిత రాసి ఫేస్బుక్ లో పోస్ట్ చేయడం, అవి చదివిన మిత్రులు.. సాహిత్యకారులు.. ముఖ్యంగా రెక్కల రూపశిల్పి సుగంబాబు గార్ల ప్రోత్సాహం ఈ పుస్తకానికి ప్రేరణనిచ్చింది..

ఈ పుస్తకాన్ని వైద్య, ఆరోగ్య, పోలీసు, పారిశుద్ధ్య సేవామూర్తులకు అంకితం ఇవ్వడం జరిగింది.

– డా. కేతవరపు రాజ్య శ్రీ
8500121990

30% డిస్కౌంట్ కావాలా?


పుస్తక మిత్ర

నవతెలంగాణ పుస్తక మిత్రలో చేరండి!
సంవత్సరానికి ఐదు వేలకి పైగా లాభం పొందండి!
వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి!
ఫోన్ : 9490099350/378/373



Fb Page : navatelanganapublishinghouse
website : www.navatelanganabooks.com

# ఎవడ్రా నన్ను పౌరుడు కాదన్నది?




రచయిత : **ప్రొ. మాడభూషి శ్రీధర్**

**పేజీలు : 144 వెల : రూ. 130/**

ప్రతులకు : మలుపు బుక్స్, హైదరాబాద్ 3-6-677/2, ప్లాట్ నెం. 302, ఎం.ఎస్.కె. టవర్స్ స్ట్రీట్ నెం. 11, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029.
సెల్ : 9866559868


శ్రీధర్ న్యాయశాస్త్ర ఆచార్యుడు, నల్సార్ లా యూనివర్సిటీలో రిజిస్ట్రార్‌గా, ఆచార్యుడుగా పనిచేశారు. 2019లో కేంద్ర ప్రభుత్వం భారత ప్రజల్ని తమ పౌరసత్వం రుజువు చేసుకోవాలి అనే ధోరణిలో CAA; NRC; NPR (జన పట్టిక) చట్టాలను తీసుకు వచ్చింది. ఏప్రిల్ 1వ తేదీ ఆల్ ఫూల్స్ డే నాడు జనుల నుంచి జన పట్టిక వివరాల సేకరణ కేంద్రం మొదలెట్టింది. మొదట CAA; తరువాత N P R, ఆ తరువాత NRC అన్నాడు సాక్షాత్తూ హెూంమంత్రి అమిత్ షా...

ఆర్టికల్ 5 ప్రకారం భారతదేశంలో నివసిస్తున్న వారికి, జన్మించిన వారికీ, దేశంలో పుట్టకపోయినా వారి తల్లిదండ్రుల్లో ఒకరు భారత్ లో పుట్టినా పౌరసత్వం లభిస్తుంది. అయిదు సం॥లు భారత్ లో సాధారణ వ్యక్తిగా నివసించి ఉంటే వారు పౌరసత్వం దరఖాస్తు చేసుకోవచ్చు. అనేక ప్రభుత్వ గెజిట్లు అనుబంధంగా (పేజి 123) ఇచ్చారు. కార్గిల్ పోరాటంలో భారత్‌ను గెలిపించిన సనావుల్లా పౌరసత్వ నిర్ధారణలో భారతీయుడు కాదు అన్నారు (పేజి 115). పౌరసత్వం రుజువు కాని వారిని డిటెన్షన్ క్యాంపుల్లో పెట్టి బాధిస్తారు.

1973 సుప్రీం కోర్టు కేశవానంద భారతి కేసులో రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఈ దేశంలో ఎవరికీ లేదని స్పష్టంగా చెప్పింది. ఈ తీర్పును ఈనాటి కేంద్ర సర్కార్ ఖాతరు చేయడం లేదు. ఇతర దేశాల నుండి మన దేశానికి వలసదారులుగానో, శరణార్థులుగానో వచ్చి 11 సం॥లు పైబడి నివసిస్తున్న వారికి మన దేశ పౌరసత్వం సహజంగానే లభిస్తుంది. (పేజి 119)

CAA; NRCలను ఎందుకు భారతీయ పౌరులు వ్యతిరేకించాలో చట్టాలు - రాజ్యాంగం - తీర్పులు - ఆర్టికల్ లోని అంశాలు.. అందరికీ అర్థం అయ్యేలా శ్రీధర్ చక్కగా రాశారు. ఈ చట్టాలు ముస్లింలను టార్గెట్ చేసి రూపొందించారనే అంశం తేలిగ్గా తెలిసిపోతోంది. 2020 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ (U P) లో అజంఘర్‌లో CAA ను విమర్శించినందుకు 135 మంది మీద రాజద్రోహం కేసులు పెట్టారు. 20 మందిని అరెస్టు చేశారు. ఇలా ఎన్నో అంశాల్ని చర్చించారు. తప్పక చదవాల్సిన ఓ గొప్ప పుస్తకం ఇది. ప్రతి పౌరుడి చేతిలో ఉండాల్సిన విలువైన పుస్తకం ఇది.

# 22 మే - హాషింపురా




రచయిత: **విభూతి నారాయణ్ రాయ్**

**పేజీలు: 144 వెల: రూ.150/**

ప్రతులకు: మలుపు బుక్స్, హైదరాబాద్ 3-6-677-2, ప్లాట్ నెం. 302, ఎం.ఎస్.కె.టవర్స్ స్ట్రీట్ నెం. 11. హిమాయత్ నగర్, హైదరాబాద్-500029.
సెల్ : 9866559868

మరుగున పడ్డ పోలీసు హత్యాకాండకు అక్షర రూపం ఈ పుస్తకం.

సుమంతోబెనర్జీ, వరవరరావులు చక్కటి ముందుమాటలు రాసారు. రాజ్యాన్ని ధిక్కరించే వారిని చిత్రహింసలతో మట్టుబెట్టడం సర్వసాధారణమైంది.

ఈ పుస్తక రచయిత విభూతి నారాయణ్ రాయ్ మూడు దశాబ్దాల క్రితం యుపిలోని హాషింపురాలో పోలీసులు చేసిన హత్యలు, మతోన్మాద మూకల రాక్షసకాండను అక్షరీకరించారు.

చట్ట వ్యతిరేక పోలీసు హత్యలకు గురైన బాధిత కుటుంబాల న్యాయ పోరాటానికి కూడా సంఘీభావం తెలిపి పోరాటాలు చేయలంటారు సుమంతో బెనర్జీ తన ముందుమాటలో.

హాషింపురా కంటోన్మెంట్లో మిలటరీ ఆఫీసర్స్ వుండే క్వార్టర్స్ ఆవల బస్తీలో ముస్లింలు వుంటారు. అగ్రవర్ణ హిందూ మిలటరీ ఆఫీసర్ తమ్ముడు, ఆర్ఎస్ఎస్ కార్యకర్త. అతడు హాషింపురా, మీరట్ - పరిసర ప్రాంతాల్లో చేయని ఆగడాలు లేవు. చంపడం, చెరచడం, చెరసాలకు పంపించడం అతని రోజువారీ కార్యక్రమాలు. అతడి చర్యల్ని తట్టుకోలేని కొందరు చంపేస్తారు. అతని శవం అక్కడ వుండగానే ఆర్మీ ప్రొవెన్షియల్ ఆర్మ్డ్ కానిస్టేబుల్ లలీను ఉసికొల్పి ఓ సైన్యాధికారి హాషింపురా ముస్లిం బస్తీ మీద దాడి చేసి చంపిన వైనాన్ని కళ్ళకు కట్టినట్లు రాశారు. దాదాపు 44 మందిని చంపి వ్యాన్‌లో తెచ్చి గాంగ్ నహర్ లో వేసిన బీభత్సమే ఈ పుస్తకం. రచయిత కూడా యుపిలో ఐపీఎస్ అధికారే. కాశ్మీర్ లోయలోనూ పనిచేశాడు. "గుజరాత్ : ది మేకింగ్ ఆఫ్ ఎ ట్రాజడీ" గ్రంథంతో మంచి పేరు వచ్చింది. 5, 6 నవలలు రాశారు. వి.వి. జ్యోతి అనువాదం చివరి పేజీ దాకా ఉత్కంఠ భరితంగా చదివింప చేసింది. చరిత్ర అధ్యయన విద్యార్థులు - ప్రగతిశీల - అభ్యుదయవాదులు... సాధారణ ప్రజలు సైతం ఎవరు? ఏమిటి? రాజ్యం చేస్తున్న మారణకాండను అర్థం చేసుకొనేందుకు తప్పక చదవాల్సిన ఓ గొప్ప రాజకీయ విశ్లేషణా గ్రంథం ఇది. ఎన్. వేణుగోపాల్ రాసిన అభిప్రాయం ఆలోచింపచేస్తుంది.

# పుస్తకాలు గతమా, వర్తమానమా, భవిష్యత్తా?

–ఎన్ వేణుగోపాల్



‘ఇంతకాలమూ కాయితాల్లోనే గడిచిపోయింది, కన్నీటి కాయితాల్లోనే గడిచిపోయింది’ అని మో అన్నట్టు ఒకసారి పట్టుకున్నదంటే పుస్తకం మనిషిని జీవితపర్యంతం శాసిస్తుంది, ఆ మనిషి తననే శ్వాసించేలా చేస్తుంది. మనిషిని నడిపిస్తుంది,

మొట్టమొదట చూసిన సోవియట్ పుస్తకం ఇమాన్యువల్ కజకేవిచ్ ‘మిత్రుని హృదయం’ అని గుర్తు. వరవరరావు గారికీ, మా అక్కయ్య హేమలతకూ పెళ్లి జరిగిన సందర్భంగా 1964లో అది ఎవరో మిత్రులు కానుకగా ఇచ్చినట్టు గుర్తు. దాదాపు మూడు వందల పేజీల నీలి రంగు క్యాలికో బౌండు పుస్తకం. దాని మీద బంగారు రంగులో ఉబ్బెత్తుగా పుస్తకం పేరు, రచయిత పేరు. నలభై సంవత్సరాలు గడిచిపోయాక కూడ ఇప్పటికీ కళ్ల ముందు ఆడుతున్నాయి.

ఎమర్జెన్సీలోనో, ఎమర్జెన్సీ తర్వాతనో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ దుకాణం వరంగల్ మండీబజార్‌లో మొదలయింది. సృజన ప్రూఫ్‌లు దిద్దడానికి ప్రెస్‌కు వెళ్లి, ఆ పని అయిపోయినతర్వాత మండీబజార్ దాకా నడిచి విశాలాంధ్రలో కాసేపు పుస్తకాలు చూసి, తిరగేసి, కళ్లనిండా మనసు నిండా నింపుకుని ఇంటికి రావడం అలవాటుగా మారింది. ఆ మండీ బజార్ విశాలాంధ్ర దుకాణం రెండు మడిగెల ఇల్లు. లోపల ఎన్నెన్నో సోవియట్ పుస్తకాలు. కొన్ని పాత ఫారిన్ లాంగ్వేజెస్ పబ్లిషింగ్ హౌస్ పుస్తకాలతో పాటు గుట్టలుగా ప్రొగ్రెస్ పబ్లిషర్స్. ప్రగతి ప్రచురణాలయం, మిర్ పబ్లిషర్స్ పుస్తకాలు. అప్పటికింకా రాదుగ ప్రచురణలు ప్రారంభం కాలేదు. దాదాపు అన్నీ క్యాలికో బౌండ్ పుస్తకాలే. మార్క్స్ ఎంగెల్స్ రచనలు, ముఖ్యంగా లెనిన్ రచనలు పేపర్ బ్యాక్‌లు ఉండేవి. లోపల దళసరి తెల్లని తెలుపు కాగితం. సన్నని అక్షరాలు. పిల్లల పుస్తకాలైతే చెప్పనక్కరలేదు. రంగురంగుల బొమ్మలు. పెద్ద పెద్ద అక్షరాలు. చదువుతుంటే భాష కొంచెం చిత్రంగా ఉన్నట్టుండేది గాని దానిలోనూ ఒక సొగసు, ఒక ఆకర్షణ ఉండేవి.

పేదజనం, శ్వేత రాత్రులు, అజేయ సైనికుడు, ప్రశాంత ప్రత్యూషాలు, అమ్మ, జమీల్యా, అయిలీత, అన్నా కెరెనీనా, తండ్రులూ కొడుకులూ.... మొదటిసారి రాక్ లోంచి తీసి, అటూ ఇటూ ప్రేమగా తడిమి, తెరిచి వాసన చూసి, అతి భద్రంగా అప్పటి మేనేజర్ విజయప్రసాద్ బల్ల మీద పెట్టి... ముప్పై ఐదు సంవత్సరాలు దాటిపోయినా ప్రతి క్షణమూ ఇప్పుడే అనుభవిస్తున్నట్టుగా ఉంది. పుష్కిన్ కవిత్వం, మరీ ముఖ్యంగా వాట్ మీన్స్ మై నేమ్ టు యు, ఇట్ విల్ డై ఆజ్ డజ్ ది మెలాంకలీ మర్మర్ ఆఫ్ డిస్టాంట్ వేవ్స్ అని గొంతెత్తి చదువుకుంటూ, ఆ పద్దెనిమిదో, పందొమ్మిదో ఏట, అది పుష్కిన్ నాకోసమే రాశాడనుకున్న గుండె సవ్వడి ఇంకా చెవుల్లో మోగుతూనే ఉంది. బాలసాహిత్యమో, కవిత్వమో, కథో, నవలో, జానపద గాథలో, సాహిత్య విమర్శో, తాత్విక, రాజకీయార్థిక విషయాలో మాత్రమే కాదు, ఏదైనా సరే అసలు అది ప్రపంచానికి తెరిచిపెట్టిన ఒక కిటికీ. హృదయాన్ని వెలిగించిన ఒక మెరుపు. మనశ్శరీరాలను ముద్దాడి అలౌకిక అనుభూతిని అందించిన వెన్నెల. ఆ ప్రచురణలే లేకపోతే టాల్ స్టాయ్, డాస్టవిస్కీ, గోగోల్, కుప్రిన్, గోర్కీ, షోలకోవ్, పుష్కిన్, గమ్జతోవ్, కజకేవిచ్, మయకోవస్కీ, లూనషార్స్కీ, సుఖోమ్లిన్స్కీ, మకరెంకో, క్రుపస్కయా, కొల్లోంటాయ్ లాంటి వందలాది పేర్లు మన కుటుంబ సభ్యుల పేర్లంత సన్నిహితమై ఉండేవేనా?

కేవలం రష్యన్ రచయితలు మాత్రమే కాదు, ఎందరో యూరపియన్ రచయితలు కూడ నాకు మొదట తెలిసింది ప్రొగ్రెస్ పబ్లిషర్స్ పుస్తకాల ద్వారానే. షేక్స్పియర్ మాక్ బెత్, ఆస్కార్ వైల్డ్ కథలు, లూయి కారొల్ ఆలిస్ ఇన్ వండర్ లాండ్ మాస్కో మీదుగానే నా కళ్లకు చేరాయి. యూరీ బోరెవ్ ఈస్థటిక్స్, యూరీ ఖారిన్, థియొడర్ ఒయిజర్మన్‌ల తత్వశాస్త్రం, చేగువేరాతో సహా ఎందరివో జీవితచరిత్రలు, రాజకీయార్థిక శాస్త్రం, విద్యా ప్రయోగాలు, రెండో ప్రపంచ యుద్ధ అనుభవాలు ఎన్ని జ్ఞాపకాలు.

ఇక నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం, రసాయన మూలకాల రహస్యాలు, చక్షువు–జగచ్చక్షువు లాంటి విజ్ఞాన శాస్త్రాల పుస్తకాలు, గణిత శాస్త్ర పుస్తకాలు, చివరికి చదరంగం మీద పుస్తకాలూ.. ఆ పుస్తకాలే లేకుంటే ఏమయ్యేవాళ్లం? ఇట్లా ఉండేవాళ్లమేనా?


సోవియట్ తెలుగు ప్రచురణలు 1956 డిసెంబర్‌లో మొదలయ్యాయి. మొదటి పుస్తకం సుతయేవ్ రాసిన ‘ఎవరు మ్యావ్ అన్నారు’ అనే పిల్లల పుస్తకం.

అప్పటి నుంచి 1989 దాకా మాస్కో నుంచి తెలుగులో మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ రచనల అనువాదాలతో సహా కనీసం మూడు వందల పుస్తకాలైనా వెలువడి ఉంటాయని నా అంచనా. అవన్నీ ఎక్కడైనా ఒక్కచోట ఉన్నాయా? అసలు జాబితా అయినా దొరుకుతుందా? ఆ మూడువందల పుస్తకాలు కొన్ని లక్షల ప్రతులు అచ్చయి ఉంటాయి. వాటిని ముట్టుకున్న, చదివిన, పంచుకున్న, వాటితో కదిలిపోయిన లక్షలాది మంది అనుభవాలన్నీ ఏమవుతాయి? అదంతా పతనమైపోయిన సోవియట్ యూనియన్ లాగ భూతకాలంలో కలిసిపోయిందా? అది విషాద వర్తమానమా? ఉజ్వల భవిష్యత్తా? అనిల్ బత్తుల వంటి ఔత్సాహికుల వల్ల, అపార అవకాశాలు ఇస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల అవన్నీ మళ్లీ ఈ అంతర్జాలం మీద కనబడతాయా? ఆ మాయాజాలం మళ్లీ వికసిస్తుందా?

సోవియట్ యూనియన్ కూలిపోయి ఉండవచ్చు కాని తన వనరులలో గణనీయమైన భాగాన్ని వెచ్చించి ప్రపంచానికంతా ఇంత జ్ఞానదానం చేసిన స్ఫూర్తి సంగతి ఏమిటి? వందలాది భాషలలో కోట్లాది పుస్తకాలు ప్రచురించి దేశదేశాల పాఠకుల అవసరాలను తీర్చడానికి, వారి కొనుగోలుశక్తిని దృష్టిలో పెట్టుకుని కారుచవకగా అందించడానికి, సోవియట్ ప్రజానీకం తమ శ్రమ ఎంత వెచ్చించి ఉంటారు? ఆ నిస్వార్థత్యాగం గతమా, వర్తమానమా, భవిష్యత్తా? రెండు కోట్ల మందిని బలిపెట్టి హిట్లర్ దుర్మార్గం నుంచి ప్రపంచాన్ని కాపాడిన ఆ మహాత్యాగ శక్తిని అప్పటి కవి ‘కోటి గొంతులు నిన్ను కోరి రమ్మన్నాయి’ అని పిలిచాడు. ఆ పుస్తకప్రచురణ స్ఫూర్తినైనా మళ్లీ కోరి రమ్మనడానికి కోటిగొంతులు పలకవలసిన అవసరం లేదా?

**సారంగ సాహిత్య వారపత్రిక సౌజన్యంతో....**

# పారిస్ కమ్యూన్ 150




రచన: **కారల్ మార్క్స్, వి.ఐ. లెనిన్ బోర్టోల్ట్ బ్రెక్ట్**
పరిచయం : **విజయప్రసాద్**
అనువాదం : **ఎస్.వెంకట్రావు, గుడిపూడి విజయరావు**
**పేజీలు : 112, వెల : రూ.100/-**
ప్రతులకు :నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అన్ని పుస్తక కేంద్రాలలో
**ఫోన్ : 9490099350**


ప్రపంచంలో మొట్టమొదటి సారిగా 1871లో 72 రోజులపాటు పారిస్ ప్రజలు ఒక ఆదర్శవంతమైన ప్రపంచానికి ద్వారాలు తెరిచారు. ఫ్రాన్స్ పాలక వర్గాలు దేశాన్ని వినాశకర యుద్ధంలోకి నెట్టి ప్రష్యాకు దాసోహం చేయడంతో పారిస్ కార్మికులంతా ఒకటయ్యారు. సొంత ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రయత్నాన్ని మార్క్స్ శ్లాఘించాడు 1871 ఏప్రిల్ 12 తన స్నేహితుడైన కుగెల్మాన్‌కు లేఖ రాస్తూ హర్షాతిరేకం ప్రకటించాడు.

1879 ఫ్రెంచి విప్లవానికి, 1847 తిరుగుబాటుకు వారసుల్లా ఈ పారిస్ కార్మికులు నగర వీధుల్లో నడిచారు. ప్రపంచ శ్రామిక ప్రజలు తామే రూపొందించుకొని తామేనిర్వహించుకునే ఒక ప్రపంచాన్ని సృష్టించవచ్చుననే ఆశతో ప్రతి అడుగూ స్వర్గం వైపు వేశారు. బుర్జువా వర్గం కుట్రలతో పారిస్ కమ్యూన్ కూలినా.. అది ఎంతో ప్రాధాన్యత సంతరించుకొంది.
"బ్యూరా క్రాటిక్ సైనిక్ యంత్రాంగాన్ని ఒక చేతినుండి మరో చేతికి మార్చడం కాదు దాన్ని ధ్వంసం చేయాలి.' అంటారు మార్క్స్. ప్రతి ఓటమి కార్మికవర్గానికి ఒక పాఠం. కమ్యూన్ కేవలం 2 నెలలే అధికారంలో ఉంది. పారిస్ కమ్యూన్ అనగానే గుస్టావ్ కోర్బెట్ (1819-1877) గుర్తుకొస్తారు. 1848 ఫ్రెంచి విప్లవం, 1871 పారిస్ కమ్యూన్‌లలో ఆయన పాత్ర విస్మరింపలేనిది. పారిస్ కమ్యూన్‌లో కళాకారులు సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడిగా కార్మిక వర్గ నాయకత్వంలో ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిగా ఆయన ఎన్నికయ్యాడు. ఆ తరువాత జైలు శిక్షలు, జరిమానాలు, అప్పులతో ఇబ్బందులు పడ్డాడు. 47 మంది చిత్రకారులు, శిల్పకారులు, నిర్మాణ నిపుణులు అలంకరణ కళాకారులు ఏకమై తమ లక్ష్యాన్ని ప్రకటించారు. 72 రోజుల కార్మికరాజ్యం 1871 మే 28 పరిసమాప్తమైంది. ప్రజల్ని ఉచకోత కోసారు. యూజన్ పోట్టర్ కవిత అంతర్జాతీయ గీతం అయింది. "కమ్యూనిస్ట్ ప్రణాళికకు తాను అవసరమనుకున్న ఒకే ఒక దిద్దుబాటును మార్క్స్ పారిస్ కమ్యూనార్డుల విప్లవ అనుభవం ప్రాతిపదిక మీద చేసాడు. 'కమ్యూనిస్ట్ ప్రణాళిక'కు మార్క్స్, ఎంగెల్స్‌లు కలిసి రాసిన చివరి పీఠికలో ఈ దిద్దుబాటు ఉంటుంది. పారిస్ కమ్యూన్ అనుభవాలపై "ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం" గ్రంథాన్ని మార్క్స్ రాసారు.

బ్యూరో క్రటిక్ మిలటరీ రాజ్యయంత్రాంగాన్ని బ్రద్దలు చేయడం. తుత్తు నియలు చేయడం, ప్రతి నిజమైన ప్రజా విప్లవానికి ప్రాథమిక షరతు కావాలి. సామ్రాజ్యవాదానికి సూటిగా విరుద్ధమైనది కమ్యూన్. శాశ్వత సైన్యాన్ని రద్దుచేసి దాని స్థానంలో సాయుధ ప్రజలను ప్రవేశ పెట్టడం. ఈ పుస్తకం వామపక్ష ఉద్యమ కార్యకర్తలకు చక్కటి కరదీపిక. 27 అంతర్జాతీయ ప్రచురణ సంస్థలచే సంయుక్తంగా 18 భాషల్లో ముద్రించబడింది. తెలుగులో ప్రజాశక్తి, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్‌లు సంయుక్తంగా ప్రచురించాయి. ఈ గ్రంథ పరిచయం విజయ ప్రసాద్ చేసారు. గుడిపూడి విజయరావు, ఎస్.వెంకట్రావ్ ల తెలుగు అనువాదం సరళంగా సాగుతుంది.

# కమ్యూనిస్టు అమర యోధుల త్యాగచరితం "ధీర"


సంకలనం: **రాంపల్లి రమేష్**
**పేజీలు : 192 ; వెల : రూ. 190/-**
ప్రతులకు :నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అన్ని పుస్తక కేంద్రాలలో
ఫోన్: 9490099350




స్వాతంత్ర్యోద్యమం నుండి, ఫ్యూడల్ వ్యతిరేక, జమిందారీ వ్యతిరేక పోరాటాలు చేసిన కమ్యూనిస్ట్ యోధులు ఎందరో ఉన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని నిర్మించిన వారు పార్లమెంటరీ, పార్లమెంటేతర రంగాల్లో అవిరళ కృషి చేసిన వారూ ప్రజల కోసం ప్రాణాలు అర్పించినవారు ఎందరో ఉన్నారు. అలాంటి ధీర యోధుల జీవిత గాథల వ్యాసాలే యీ పుస్తకం. ఎస్.వీరయ్య గారి ముందుమాటతో ప్రారంభం అయిన యీ పుస్తకంలో రాంపల్లి రామేష్ సుందరయ్యగారి గురించి బి.ఎన్.రెడ్డి గారి గురించి విశ్లేషణాత్మకంగా రాస్తే, మంచికంటిగారి గురించి ఆనందాచారి, కృష్ణమూర్తిగారి గురించి సాంబరాజు యాదగిరి, దేవులపల్లి వెంకటేశ్వరరావుగారి గురించి స్ఫూర్తి, సర్వదేవభట్ల రామనాథం గురించి అనంతోజు మోహన్‌కృష్ణ, చారిత్రక జ్ఞాపకం "పద్మ" గురించి సలీమా, కొండపల్లి లక్ష్మి నరసింహారావు (కె.ఎల్) గారి గురించి కవి యాకూబ్ లాంటి వారు రాసిన వ్యాస ఎర్రమందారం యీ ధీర.

రావి నారాయణరెడ్డి, కేవల్ కిషన్, గబ్బెట గోపాల్‌రెడ్డి, ఎస్.వి.కె. ప్రసాద్, మద్దికాయల ఓంకార్, రాజ్‌బహదూర్ గౌర్, రావెళ్ళ సత్యం, చల్లా సీతారాంరెడ్డి, నల్లమల గిరిప్రసాద్, నంద్యాల శ్రీనివాసరెడ్డి లాంటి వారి విప్లవ జీవన గమనం నేటి తరం యువతకు నిత్య స్ఫూర్తిదాయకం. ఈ వామపక్ష నేతల త్యాగమయ జీవితాలు ఆదర్శనీయం. ఆచరణీయం. అంతా తప్పక చదవాల్సిన గొప్ప చరిత్రక గ్రంథం.


## భారత చరిత్ర - మార్క్సిస్ట్ అవగాహన




ఈ పుస్తకంలో ఎంతో విలువైన వ్యాసాలున్నాయి. భారతదేశ చరిత్రపట్ల మార్క్స్ అంచనాల నుండి ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ దృక్పథాల దాకా ఎంతో విలువైన సమాచారం ఉంది. **భారత చరిత్రపై మార్క్సిస్టు దృష్టికోణం ఏర్పడిన తీరు గురించిన ఇర్ఫాన్ హబీబ్ వ్యాసం ఎంతో విలువైనది.** మానవ జాతి పరిణామంపై కారల్‌మార్క్స్ పరిశీలనలు అంటూ అర్చనా ప్రసాద్ ఎంతో అవగాహనతో కూడిన వ్యాసం రాసారు. పెట్టుబడిదారీ పూర్వపు సమాజాలు గురించి మార్క్స్ అంచనాలు అంటూ కె.విన్.బి. అండర్సన్ వ్యాసం ఆలోచింపజేస్తుంది.

రచన : **ప్రభాత్ పట్నాయక్, ఇర్ఫాన్ హబీబ్ అర్చనా ప్రసాద్, కెవిన్.బి..అండెర్సన్**
**తెలుగు: కె. వీరయ్య**
**పేజీలు : 72 ; వెల : రూ. 75/-**
ప్రతులకు :నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అన్ని పుస్తక కేంద్రాలలో
**ఫోన్ : 9490099350**

## సంస్కృతి - మార్క్సిజం





రచయిత : **రావు కృష్ణారావు**
**పేజీలు : 144, వెల: రూ.40/-**
**ప్రతులకు :** డా॥ చెలికాని రామారావు మెమోరియల్ కమిటీ
రామచంద్రపురం, తూ.గో 533255
స్టాలిన్, సెల్ : **9849348162**

డా॥ చెలికాని రేణుకాదేవికి అంకితంగా రావుకృష్ణారావు యీ సిద్ధాంత గ్రంథం రచియించారు. ఈ పుస్తకంలో సంస్కృతి అంటే ఏమిటి? ఆర్థిక నిర్మాణం - సంస్కృతి రాజకీయార్థశాస్త్రం, పెట్టుబడిదారి సంస్కృతి - మార్క్సిజం, సరుకుల ఆరాధన సామ్రాజ్యం, సంస్కృతి, వినిమయ సంస్కృతి అడ్వర్‌టైజింగ్, మార్క్సిజం-సంస్కృతి, ప్రస్తుత పెట్టుబడిదారీ సంస్కృతి ఒక విమర్శ. యీ పుస్తకంలో విశ్లేషణాత్మకంగా రాసిన అంశాలు. సంస్కృతికి 250 పైగా నిర్వచనాలు ఉన్నాయి అంటారు రచయిత.

## భారతీయ సాంఘిక తత్త్వం - సమకాలీన ధోరణులు

కె.కేశవరావు గారి సిద్ధాంత వ్యాసం Social Philosophy in Recent Indian Thought కు ఇది డా॥గోపాలం చేసిన సంక్షిప్త తెలుగు అనువాదం. సామాజిక తత్వశాస్త్రంలోని మానవీయ శాస్త్రాలు అన్నీ కలగలిసి ఉంటాయి. లోతైన భారతీయ దర్శనంలో తాత్విక చింతనా ధోరణి క్రమానుగతంగా ముందుకు సాగుతుంది. బౌద్ధ-జైన మతాల నుండి రాజారామ్మోహన్ రాయ్, రాధాకృష్ణన్, ఠాగూర్, గాంధీ, కబీర్, నానక్, చైతన్యల దాకా వారి భావాలు తెల్సుకోవాలి. డాక్టరేట్ కోసం 1987లో సమర్పించిన పరిశోధనా పత్రం యీ పుస్తకం.





రచన : **డా॥ కె.కేశవరావు**
**పేజీలు : 176, వెల: రూ. 150/-**
**ప్రతులకు అడుగుజాడలు పబ్లికేషన్స్ ఎం.ఎస్.కె.టవర్స్ ప్లాట్-410 స్ట్రీట్ -11 హిమాయత్‌నగర్, హైదరాబాద్ 500026**

### మీరు ఈ పుస్తకాలు చదివారా?

1. ది ఏన్షెంట్ సొసైటి - హెన్రీ మోర్గాన్(1877)
2. ఏం చేయాలి(నవల) - నికోలాయ్ చెర్నిషేవిస్కీ(అలెగ్జాండర్ 2 పాలనపై)
3. ఏం చేయాలి ? - లెనిన్
4. రైట్స్ ఆఫ్ మాన్ - థామస్ పైన్
5. వామపక్షాలు పునర్నిర్మాణం - హార్నేకర్
6. గోర్కి - అమ్మ(నవల)
7. వార్ & పీస్ - టాల్‌స్టాయ్
8. మంచి కమ్యూనిస్ట్ ఎలా వుండాలి ? - లీ షావ్ చీ
9. పెట్టుబడిదారీ వ్యవస్థ - సోషలిజం - మార్త హార్నేకర్
10. నిర్మించేందుకు ఓ ప్రపంచం 21వ శతాబ్దపు సోషలిజం కొత్తదారులు - హార్నేకర్

## కొత్త పుస్తకాలు ...





### కేళీగోపాలమ్

రచయిత : **మల్లాది రామకృష్ణశాస్త్రి**
ప్రచురణ : సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ
పేజీలు : 208, వెల : రూ. 160/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350





### వైతాళికుడు అంబేద్కర్

రచయిత : **మధు లిమాయె**
ప్రచురణ : జైభారత్ పబ్లికేషన్స్
పేజీలు : 249, వెల : రూ. 160/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350





### సూర్యాస్తమయం

రచయిత : **డి.సుందరరావు**
ప్రచురణ : విజయ ప్రచురణ
పేజీలు : 198, వెల : రూ. 150/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350





### బీబీ అమ్తుస్సలామ్

రచయిత : **విజయవిహారం రమణమూర్తి**
ప్రచురణ : జైభారత్ పబ్లికేషన్స్
పేజీలు : 602, వెల : రూ. 380/-
ప్రతులకు : నవతెలంగాణ,
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350




### దళితుల చరిత్ర (7వ భాగం)

రచయిత : **డా.కత్తిపద్మారావు**
ప్రచురణ : లోకాయుత ప్రచురణలు
పేజీలు : 324, వెల : రూ. 300/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350




### పిడికిళ్ళు మొలిచిన పంటచేలు

రచయిత : **అరుణ్**
ప్రచురణ : విప్లవ రచయితల సంఘం
పేజీలు : 64, వెల : రూ. 40/-
ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
అన్ని ప్రముఖ పుస్తకాల కేంద్రాల్లో
ఫోన్ : 9490099350


## 'e' పేజీకి మీరూ రాయవచ్చు!

మీరు చదివిన మంచి పుస్తకం - ఆ పుస్తక పబ్లిషర్ - పేజీలు - ప్రైస్ (వెల), లభించు చోటు తెలుపుతూ రాయండి. కాంపిటేటివ్ బుక్స్ వివరాలు రాయండి. అలాగే రాబోయే తరం రచయితలకు, కవులకు, విమర్శకులకు - పెద్దలకు, పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు, కొత్త దంపతులకు, ఇలా పలు వర్గాలు గల ప్రజలకు ఏయే పుస్తకాలు (మంచివి - తప్పనిసరిగా చదవాల్సినవి క్లుప్తంగా 'e' పేజీకి వివరాలు తెలుపుతూ రాయండి. వ్యాసంతో పాటు మీ ఫోటో - చిరునామా - వాట్సప్ నెంబర్ (ఫోన్) తెలపండి.


**మా చిరునామా :** 'e' పేజీ - కిటికి, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్
ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, ఇండస్ట్రియల్ ఏరియా
అజామాబాద్, హైదరాబాద్-500020.
ఫోన్ /వాట్సప్ : **9490099350**

## కొత్త పుస్తకాలు ...


## New Arrivals ...





**అంబేద్కర్ చూపు**
రచయిత: **డా.కత్తి పద్మారావు**
పేజీలు : 415, వెల : రూ. 400/-
ప్రచురణ: **లోకాయుత ప్రచురణలు**





**తెహ్‌జీబ్**
రచయిత : **వరవరరావు**
పేజీలు : 160, వెల : రూ. 120/-
ప్రచురణ: **విప్లవ రచయితల సంఘం**





**బ్రాహ్మణవాదం**
రచన: **వరవరరావు**
పేజీలు : 133, వెల : రూ. 100/-
ప్రచురణ: **విప్లవ రచయితల సంఘం**





**దళితుల చరిత్ర**
**1,2,3,4 భాగాలు**
రచన : **డా.కత్తి పద్మారావు**
పేజీలు : 168, వెల : రూ. 100/-
ప్రచురణ: **లోకాయుత ప్రచురణలు**





**రైతుబిడ్డడు గెరిల్లాగా...**
రచయిత : **కె.అనురాధ**
పేజీలు : *191*, వెల : రూ. *250/-*
ప్రచురణ: **హైదరాబాద్ బుక్ ట్రస్ట్**




**లేఖా సాహిత్యం**
సంపాదకత్వం : **కాత్యాయనీ విద్మహే**
పేజీలు : *39*, వెల : రూ. *30/-*
ప్రచురణ: **విప్లవ రచయితల సంఘం**




**ప్రజాస్వామ్యం**
తరాలు మారిన గిరిజనుల తలరాతలు మారేనా?
రచన : **మల్లాది రామకృష్ణశాస్త్రి**
పేజీలు : *208*, వెల : రూ. *160/-*
ప్రచురణ: **అట్టడుగు దృక్పథాల ప్రచురణ**




**మన బాలూ కథ**
రచన : **భాస్కరుని సత్య జగదీష్**
పేజీలు : *281*, వెల : రూ. *350/-*
ప్రచురణ: **మధురం పబ్లికేషన్స్**

**ప్రతులకు : నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్, 21/1, ఆజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం, హైదరాబాద్-20, ఫోన్: 9490099350/378**

## Book - Post

From :

**Navatelangana Publishing House**
M.H. Bhavan, 21/1, Azamabad,
Near RTC Kalyana Mantapam
Hyderabad-20

To :

....................................
....................................
....................................
....................................